విశ్వసేన వాయిస్, దిన పత్రిక
లో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల, నియోజకవర్గాల మరియు మండల వారిగా రిపోర్టర్లు కావలెను ఫోన్ నంబర్:
9440701703

అను దినం - జనం వాయిస్
https://www.viswasenavoice.com
# విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY
Scanned with CamScanner

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 66 | బుధవారం 03 - 09 - 2025 | ఎడిటర్ : ఎం రవీందర్ | సెల్ : 9440701703 | పేజీలు : 03 | వెల : 05

## బీఆర్ఎస్ నుంచి కవిత సస్పెన్షన్

- జూబ్లీహిల్స్ జాగృతి కార్యాలయం వద్ద ఉద్రిక్తత
- హరీశ్ రావు, జగదీశ్ రెడ్డి, సంతోష్ రావుకు వ్యతిరేకంగా ప్లకార్డులు
- కవిత ఏ నిర్ణయం తీసుకున్నా వెంటే ఉంటామన్న జాగృతి నేతలు



**విశ్వసేన వాయిస్, సెప్టెంబర్,,హైదరాబాద్:** బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేయడం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. పార్టీ నుంచి ఆమెను సస్పెండ్ చేస్తున్నట్టు అధికారిక ప్రకటన వెలువడిన వెంటనే, ఆమె మద్దతుదారులు, జాగృతి కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసనలకు దిగారు. జూబ్లీహిల్స్‌లోని జాగృతి ప్రధాన కార్యాలయానికి భారీ సంఖ్యలో చేరుకున్న కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. 'జై కవితక్క. జై జాగృతి' అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఇదే సమయంలో, హరీశ్ రావు, జగదీశ్ రెడ్డి, సంతోష్ రావులకు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ పరిణామంతో జాగృతి కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా జాగృతి నేతలు మాట్లాడుతూ, కవితను పార్టీ నుంచి బహిష్కరించడం వల్ల ఆమెకు ఎలాంటి నష్టం జరగదని అన్నారు. తన తండ్రి కేసీఆర్‌పై సీబీఐ విచారణను ఆమె తట్టుకోలేకపోయారని తెలిపారు. చాలా రోజులుగా కవితను పార్టీకి దూరం చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. సామాజిక తెలంగాణ కోసమే కవిత పోరాడుతున్నారని, బడుగు బలహీన వర్గాలు ఆమె వెంటే ఉంటాయని స్పష్టం చేశారు. కవిత ఏ నిర్ణయం తీసుకున్నా తాము కట్టుబడి ఉంటామని తేల్చిచెప్పారు. మరోవైపు, ఈ తాజా పరిణామాలపై ఎమ్మెల్సీ కవిత తన సన్నిహితులతో సమాలోచనలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. పార్టీ నిర్ణయం నేపథ్యంలో, తన ఎమ్మెల్సీ పదవితో పాటు పార్టీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేయాలని ఆమె నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ అంశాలపై స్పష్టత ఇచ్చేందుకు ఆమె మీడియా ముందుకు వచ్చే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

## రేవంత్ రెడ్డికి వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు

- 2021 నాటి రాజ్‌భవన్ ముట్టడి కేసులో కీలక పరిణామం
- కేసు కొట్టివేయాలంటూ హైకోర్టును ఆశ్రయించిన రేవంత్
- తదుపరి విచారణ అక్టోబర్ 7వ తేదీకి వాయిదా



**విశ్వసేన వాయిస్, సెప్టెంబర్,హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో పెద్ద ఊరట లభించింది. నాలుగేళ్ల క్రితం నమోదైన ఒక కేసులో వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాల్సిన అవసరం లేదని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ మేరకు ఆయనకు మినహాయింపు ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. వివరాల్లోకి వెళితే, 2021లో ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమం చేపట్టాయి. ఈ ఘటనపై సైఫాబాద్ పోలీసులు రేవంత్ రెడ్డితో పాటు పలువురిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి ఈ కేసు నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణ దశలో ఉంది. ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి, తనపై నమోదైన ఈ కేసును పూర్తిగా కొట్టివేయాలని కోరుతూ ఇటీవల హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, కింది కోర్టులో విచారణకు వ్యక్తిగతంగా హాజరుకావడం నుంచి ఆయనకు మినహాయింపు ఇచ్చింది. ఈ వ్యవహారంపై కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగేశ్వరరావును హైకోర్టు ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను వచ్చే నెల, అనగా అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది.

## రూ.186 కోట్ల వ్యయంతో మెడికల్, నర్సింగ్ కాలేజీలు నిర్మాణం ప్రారంభం



**విశ్వసేన వాయిస్, సెప్టెంబర్,,మహబూబాబాద్:** పట్టణ కేంద్రంలో మంగళవారం సుమారు 186 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబడిన మెడికల్, నర్సింగ్ కాలేజీలతో పాటు 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్, బాలుర-బాలికల హాస్టల్ ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి సలహాదారు వేంనరేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్, పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.ప్రారంభోత్సవం అనంతరం మంత్రులు మూడవ సంవత్సరం చదువుతున్న దమయంతి, స్వాతి, ప్రకాశ్ పాండే, మైదేహి వర్మ, అనీషా, యతేశం తదితర వైద్య విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వారి అనుభవాలు, అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ, పకడ్బందీ ప్రణాళికలతో ముందుకు సాగుతోందని చెప్పారు. జిల్లాకు ఇప్పటికే 18 టన్నుల యూరియా చేరిందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మరింత కోటా సాధించేందుకు మంత్రివర్గం త్వరలో ఢిల్లీకి వెళ్లనుందని వివరించారు. వైద్య ఆరోగ్యశాఖ బలోపేతానికి పదోన్నతులు కల్పించి, అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు.

## మూడురోజులు భారీ వర్షాలు..

### హెచ్చరించిన ఐఎండీ



**విశ్వసేన వాయిస్, సెప్టెంబర్,హైదరాబాద్ :** తెలంగాణలో మరో మూడురోజులు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతుందని.. రాబోయే 24గంటల్లో మరింత బలపడే అవకాశాలున్నాయని తెలిపింది. ఆ తర్వాత ఒడిశా మీదుగా పశ్చిమ వాయువ్య దిశగా కదిలే అవకాశాలున్నాయని పేర్కొంది. మంగళవారం ఆదిలాబాద్, కొత్తగూడెం, హన్మకొండ, జనగాం, జయశంకర్, భూపాలపల్లి, కామారెడ్డి, ఖమ్మం, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, సంగారెడ్డి, వరంగల్, వికారాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. బుధవారం ఆదిలాబాద్, కొత్తగూడెం, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని చెప్పింది. గురువారం ఆదిలాబాద్, కొత్తగూడెం, హన్మకొండ, హైదరాబాద్, జగిత్యాల, భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, కామారెడ్డి, కరీంనగర్, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, మెదక్, మల్కాజ్‌గిరి, ములుగు, నారాయణపేట, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, వనపర్తి, వికారాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో ఆదిలాబాద్, జగిత్యాల, నిర్మల్, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, ములుగు, హన్మకొండ, వరంగల్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో 11 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

## పోరాట స్ఫూర్తి శిఖరం

## రామనాథం : దండి సురేష్

### వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



**విశ్వసేన వాయిస్, సెప్టెంబర్, ఖమ్మం :** పేదల పక్షాన కడ వరకు పోరాడిన సర్వదేవభట్ల రామనాథం పోరాట స్ఫూర్తి శిఖరమని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. భూస్వామ్య కుటుంబంలో జన్మించి వందలాది ఎకరాల భూమిని పేదలకు పంచి ఇచ్చిన త్యాగమూర్తి అని ఆయన అన్నారు. సర్వదేవభట్ల రామనాథం వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో రామనాథం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ సాయుధ తెలంగాణ పోరాటంలో రామనాథం కీలక భూమిక పోషించారన్నారు. నైజాం ప్రభుత్వ నిర్బంధాలను ఎదుర్కొని సాయుధ తెలంగాణ పోరాటంలో ముందు భాగాన నిలిచిన మహెూన్నతుడన్నారు. సింగరేణి కార్మికులు వెట్టి చాకిరితో మగ్గుతున్న -సమయంలో సహచరులతో కలిసి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ను స్థాపించి సింగరేణి కార్మిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. కడవరకు కమ్యూనిస్టుగా పనిచేసిన రామనాథం నేటి తరాలకు మార్గదర్శి అని సురేష్ తెలిపారు. రామనాథం అడుగుజాడల్లో పని చేయడమే ఆయనకు మనమిచ్చే నివాళి అని సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి -సభ్యులు సిద్దినేని కర్ణకుమార్, బిజి క్లెంమెంట్, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, రావి శివరామకృష్ణ, తోట రామాంజనేయులు, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, జిల్లా సమితి సభ్యులు గాదె -లక్ష్మి నారాయణ, మల్లేష్, మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్టియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ఇల్లందు కమిటీ ఎన్నిక



**విశ్వసేన వాయిస్ ,సెప్టెంబర్ 2, ఇల్లందు:** సోమవారం ఇల్లందు పెన్షనర్ల భవనంలో జరిగిన ఐఎఫ్టియు అనుబంధ తెలంగాణ ప్రగతిశీల భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యవర్గాని ఎన్నుకోవడం జరిగింది.మండల అధ్యక్షులుగా బానోత్ బాల, ఉపాధ్యక్షులుగా సక్రాం, కార్యదర్శిగా బొర్రా రమేష్, సహాయ కార్యదర్శిగా వర్స కృష్ణ, కోశాధికారిగా బొమ్మలబోయిన వెంకన్నతో పాటు మరో 6 గురు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రావూరి ఉపేందర్ రావు తెలిపారు.ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జి. అనురాధ ప్రమాణ స్వీకారం చేయించారు.బీఆర్ఎస్ ముఖ్య నేతలతో కేసీఆర్ భేటీ..

# ఆలిండియా వర్కింగ్ ఉమెన్ సమావేశాలను జయప్రదం చేయండి

## సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపు




**విశ్వసేన వాయిస్, సెప్టెంబర్, ఖమ్మం :** ఆలిండియా వర్కింగ్ ఉమెన్ జాతీయ సదస్సు నవంబర్ 1,2తేదీల్లో హైదరాబాదులో జరగనున్నవని, అదేవిధంగా రాష్ట్ర సదస్సు సిర్పూర్ కాగజ్ నగర్ లో అక్టోబర్ 5,6 తేదీల్లో జరుగుతుందని ఆర్టీసీ రంగంలో పనిచేస్తున్న వర్కింగ్ ఉమెన్ మహిళలందరూ సదస్సు జయప్రదం కావడానికి సహకరించాలని సిఐటియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఖమ్మం లోని సిఐటియు జిల్లా కార్యాలయంలో గుండు మాధవరావు అధ్యక్షతన ఏర్పాటు అయిన స్టాఫ్ %డ% వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ కమిటీ సమావేశంలో పాలడుగు భాస్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ ఎస్ డబ్ల్యు రాష్ట్ర మహాసభలు ఖమ్మంలో ఘనంగా నిర్వహించారని మహాసభల నిర్వహణకు సహకరించిన ఆర్టీసీ ఉద్యోగులందరుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.వర్కింగ్ ఉమెన్ సమావేశాల్లో మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటినీ వెలుగులోకి తెస్తామని, వాటి పరిష్కారం కోసం ఆందోళనా కార్యక్రమాలు రూపొందిస్తామని అందుకని సమావేశాలు జయప్రదం కోసం అందరూ సహకరించాలని సిఐటియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రజా రవాణా రంగం ఆర్టీసీలను రక్షించడం కోసం అఖిలభారత రోడ్డు రవాణా కార్మికుల సమాఖ్య (ఎఐఆర్ టిడబ్ల్యూఎఫ్) పిలుపుమేరకు జరుగునున్న ఆందోళనా కార్యక్రమాల్లో భాగంగా "సెప్టెంబర్ 12వ తేదీన సేవ్ ఆర్టీసి డే" గా పాటించి ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులందరూ విధులకు హాజరుకావాలని విఎస్ రావు పిలుపునిచ్చారు. ఖమ్మంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో గుండు మాధవరావు అధ్యక్షతన ఏర్పాటైన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్( సిఐటియు అనుబంధం) ఖమ్మం రీజియన్ కమిటీ సమావేశంలో విస్ రావు మాట్లాడుతూ,ఆర్టీసీల రక్షణ,ఆర్టీసీ కార్మికుల వేతనాల పెంపు పని పరిస్థితుల మెరుగు దల తదితర సమస్యల పరిష్కారం కోసం జరిగే దేశవ్యాప్త ఆందోళన కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఖమ్మం రీజియన్ లో ప్రత్యేకించి మణుగూరు డిపోలో మహిళా కండక్టర్ మరియు మరొక డ్రైవర్ పట్ల యాజమాన్యం అనుసరించిన వైఖరి సరిగా లేదన్నారు.ఆర్టీసీ ఉద్యోగులను ఆందోళనకు గురిచేయొద్దని,వారిపై వేధింపులు చేయొద్దని,వారికి సరైన పని పరిస్థితులు కల్పించాలని,వారి సమస్యలను సానుభూతితో పరిశీలించి పరిష్కరించాలన్నారు.రీజినల్ యాజమాన్యం డిపో అధికారులను సమన్వయం చేసి ఖమ్మం రీజియన్ లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విఎస్ రావు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ముందుగా రీజియన్ సహాయ కార్యదర్శి చింతలచెరువు వెంకటకృష్ణారెడ్డి సంతాప తీర్మానం ప్రవేశ పెట్టగా సభ్యులందరూ మౌనం పాటించి మృతులకు నివాళులర్పించారు. రీజియన్ కోశాధికారి పగిళ్లపల్లి నరసింహారావు వందన సమర్పణతో ముగిసిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం లింగమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బాణాల రాంబాబు, వేము జాకబ్ రీజియన్ కమిటీ నాయకులు కూరపాటి వెంకట రామారావు, బత్తుల నాగేశ్వరరావు, భూక్యా బాలకృష్ణ, యాకయ్య,గుగ్గిళ్ళ రోశయ్య, తోకల బాబు, సరిత పర్వీనా, ఐ.వెంకటేశ్వర్లు, జె.ఉపేంద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

# రేపు కలెక్టరేట్ వద్ద ఎస్ కె ఎం ఆందోళన




**విశ్వసేన వాయిస్, సెప్టెంబర్ , ఖమ్మం :** అమెరికా సామ్రాజ్యవాద ఒత్తిళ్లకు తలొగ్గి పత్తి దిగుమతిపై సుంకాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈనెల నాలుగున కలెక్టరేట్ వద్ద ఆందోళన చేయనున్నట్లు ఎస్ కెఎం నాయకులు తెలిపారు. వామపక్ష రైతు సంఘాల సంయుక్త సమావేశం మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్లో జరిగింది. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పత్తిపై సుంకాన్ని రద్దు చేయడం ద్వారా పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఎదురవుతుందన్నారు. మోడీ రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నారని రైతు సంఘాల నేతలు ఆరోపించారు. సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ పిలుపు మేరకు పత్తికి మద్దతు ధర క్వింటాకు రూ.10075 నిర్ణయించాలని డిమాండ్ చేయనున్నట్లు వారు తెలిపారు. ఈనెల మూడున అన్ని మండల కార్యాలయాల్లో ఆందోళనలు నిర్వహించాలని, నాలుగున కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించాలని ఎస్కెఎం పిలుపునిచ్చిందని ఆ పిలుపు మేరకు ఆందోళన -నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు బొంతు రాంబాబు, వివిధ -సంఘాల నాయకులు నాగేశ్వరరావు, ఎం. నాగేశ్వరరావు, మాదినేని రమేష్, ఎస్కె మీరా, వెంకట్రామిరెడ్డి, ఎస్, ఖాసీం, ఏనుగుల ప్రకాష్, కె. నాగేశ్వరరావు, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ముఖ్య నేతలతోకేసీఆర్ భేటీ..



- ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ పార్టీ నేతలతో మరోసారి భేటీ
- కవిత సస్పెన్షన్ తరువాత పార్టీ తీసుకోవాల్సిన చర్యలపై చర్చ

**విశ్వసేన వాయిస్, సెప్టెంబర్ ,హైదరాబాద్:** ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ నేతలు హరీష్ రావు, సంతోష్ రావులపై తీవ్రమైన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇవాళ(మంగళవారం) బీఆర్ఎస్ పార్టీ ఆమెను సస్పెండ్ చేసింది. పార్టీ నాయకులతో బీఆర్ఎస్

అను దినం - జనం వాయిస్
https://www.viswasenavoice.com
# విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY



## కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కరించండి

### ఎఐటియుసి కాంట్రాక్ట్ కార్మికుల ఇంచార్జ్ జీ వీరాస్వామి సమావేశం



**విశ్వసేన వాయిస్ ,సెప్టెంబర్ 2, కొత్తగూడెం :** మంగళవారం ఉదయం కొత్తగూడెం ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ లో కాంట్రాక్ట్ కార్మికుల ఇంచార్జ్ జీ.వీరాస్వామి సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కోల్ ఇండియా లో ఏ విధంగా హై పవర్ కమిటీ వేతనాలు చెలిస్తున్నారో అదే విధంగా కాంట్రాక్ట్ కార్మికులు కూడా హై పవర్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు అదే విధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సింగరేణి యాజమాన్యం ఈఎస్ఐ హాస్పిటల్ ను నిర్మించి కాంట్రాక్ట్ కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలి అని కోరారు మరియు ప్రతి నెల కాంట్రాక్ట్ కార్మికుడికి 26 వేల రూపాయల తగ్గకుండా వేతనం చెల్లించాలి అని కోరారు మరియు కొత్తగూడెం ఏరియా లో ఉన్న పలు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల మీద చర్చించించడం జరిగింది. త్వరలోనే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల మీద జిఎం గారికి కలిసి వారికి వినతిపత్రం ఇచ్చి సమస్యలు పరిష్కరించే దిశగా ఎఐటియుసి ముందుకు వెళ్తుంది అని వివరించారు ఈ సమావేశం లో ఎఐటియుసి ఏరియా సహాయ బ్రాంచ్ కార్యదర్శి జె.గట్టయ్య, సివిల్ పిట్ కార్యదర్శి సందబోయిన శ్రీనివాస్, డిపార్ట్మెంట్ సలహాదారుడు కొవ్వూరీ రాజేశ్వరరావు, మరియు పిట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి తాళ్లూరి నాగేశ్వరరావు మరియు కాంట్రాక్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ముఖ్య నేతలతోకేసీఆర్ భేటీ..

అధినేత నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కవిత వ్యాఖ్యలపై సుధీర్ఘ చర్చల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు కవితను సస్పెండ్ చేస్తూ.. పార్టీ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఇటీవల కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరు.. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు హైకమాండ్ ఆరోపించింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ఆదేశాల మేరకు కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి.ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ పార్టీ నేతలతో మరోసారి భేటీ అయ్యారు. కవిత సస్పెన్షన్ తరువాత పార్టీ తీసుకోవాల్సిన చర్యలపై చర్చ జరుగుతున్నట్లు సమాచారం. అయితే ఈ సమావేశంలో కేటీఆర్, ప్రశాంత్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సంజయ్, మాజీ ఎంపీ వినోద్‌లు పాల్గొన్నట్లు తెలుస్తోంది. ఈ భేటీ తరువాత బీఆర్ఎస్ నేతలు మీడియా సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. భేటీ అనంతరం బీఆర్ఎస్ నేతలు కవిత సస్పెన్షన్‌పై ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.



## రైతుకు సకాలంలో యూరియా అందించలేని ప్రభుత్వం



**విశ్వసేన వాయిస్ ,సెప్టెంబర్ 2, భద్రాచలం:** కాంగ్రెస్ పాలనలో కడుపునింపే రైతుకు సకాలంలో యూరియా అందించలేని సీఎం రేవంత్ రెడ్డిని రేపు మణుగూరు రాకుండా అడ్డుకోండి. న్యూ డెమోక్రసీ నేత ముసలి సతీష్ అమ్ముడు పోతున్న పాలకులు అవినీతిగా దోచుకునే ప్రతినిధులు యూరియా కొరకు రైతులు పడుతున్న ఆవేదనలు మీకు చీమ కుట్టినట్టుగా కూడా అనిపించడం లేదా అని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ సూటి ప్రశ్నవేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రోడ్లపై వరసల్లో నిలబడి నిలబడి సోమ్మసిల్లీ పోతున్న రైతన్నల బాధలు చావులు కనబడుట లేదా మీకు యూరియా దొరకక ఉక్కిరి బిక్కిరి అవుతున్న రైతన్నల చూసి గుండె తరుక్కు పోవడం లేదా ఎన్నో ఆశలతో సాగు చేసుకుంటున్నా భూముల్లో పండించిన పంటలకు యూరియా లేని కారణంగా చేతికి రాదేమో పంట అనే దిగులుతో రైతన్నలు పురుగుల మందు తాగే పరిస్థితి కనబడుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో మీకు కనపడుటలేదా రైతుల కష్టలు చూసి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నోరు మెదపడం లేదు రైతుల కష్టాలు చూడలేని ఈ ప్రభుత్వాలకు ఈ పాలకులకు రైతు ఉద్యమాలతో బుద్ధి చెబుతామని ఆయన అన్నారు. ప్రశ్నించే ప్రతి ఒక్కరిని బాధించే మీ కాంగ్రెస్ పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిచ్చే విధంగా రైతు ఉద్యమాలు కొనసాగిస్తామని రైతులు అన్యాయంగా ఏ పాలకుడు మీద పెత్తనం చేయట్లేదు మోసం పోవడం తప్ప మోసం చేయడం చేతగానీ వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే ప్రపంచంలో అది రైతే, ప్రభుత్వంకు రైతుల మధ్యలో కావాల్సింది సమరం కాదు సకల సమస్యలకు శాంతిఉతంగా పరిష్కారం కావాలీ యావత్ ప్రపంచానికి అన్నం పెట్టే రైతన్నలకు సకాలంలో యూరియా అందించి రైతులను ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీగా డిమాండ్ చేస్తున్నాం లేని యెడల టి ఆర్ ఎస్ ప్రభుత్వంకు ఏ గతి ఐతే పడుతుందో కాంగ్రెస్ ప్రభుత్వంకూడా అదే గతి పడుతుందని తెలియజేస్తున్నాము. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతులకు 50వేల టన్నుల మెట్రిక్ యూరియాని సరఫరా చేస్తానని ప్రగల్బాలు పలికిన రేవంత్ రెడ్డి ఇప్పుడు మణుగూరు స్థానిక ఎలక్షన్ లో ఓట్లు అడగడానికి వస్తున్నాడు కార్పొరేట్ ప్రైవేట్ సంస్థలకు అమ్ముడుపోతూ రైతుల బ్రతుకులతో చలగాటం ఆడుతూ రైతులకు కత్తి కట్టినట్టుగా వ్యవహరిస్తున్నాడు రైతులతో కత్తి కట్టిన ఏ ప్రభుత్వం కూడా నిలిచినట్టు చరిత్రలో గెలిచినట్టు లేదు రైతులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం అయినా ఏ పాలకులైన కాలగర్భంలో కలిసి పోవాల్సిందే అని న్యూ డెమోక్రసీ పార్టీగా తెలియజేస్తున్నాం.

## టీజేఎఫ్ నగర మహాసభలను జయప్రదం చేయండి

- నగర మహాసభలకు మంత్రి తుమ్మల రాక
- జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరండి
- టియుడబ్ల్యూజే టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ పిలుపు




**విశ్వసేన వాయిస్ , సెప్టెంబర్ 2 , ఖమ్మం :** ఈనెల 5వ తేదీన జరిగే తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) ఖమ్మం నగర మహాసభలను విజయవంతం చేయాలని ఈ సభలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని టి యు డబ్ల్యూ జే (టి జే ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఖమ్మం నగర కమిటీ, ప్రెస్ క్లబ్ కమిటీ, ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ జర్నలిస్టు ఫోరం ముందుండి పోరాడుతుందని ప్రధానంగా ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం దశల వారి ఆందోళనలకు సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అక్రిడేషన్ ల ప్రక్రియకు కాలయాపన చేయకుండా త్వరితగతిన అక్రిడేషన్లు ఇవ్వాలని అదే విధంగా హెల్త్ కార్డులను అర్హులైన జర్నలిస్టులకు అందే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల సాధన కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమని యూనియన్ పక్షాన చేపట్టే ఆందోళనలో ప్రతి జర్నలిస్టు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈనెల 5 న ఐఎంఏ హాల్లో జరిగే యూనియన్ నగర మహాసభలను విజయవంతం చేయాలని ఈ కార్యక్రమానికి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని కావున ఈ సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జె (టి జె ఎఫ్) ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు వెలుగు ప్రశాంత్ రెడ్డి, మందుల ఉపేందర్, వనం నాగయ్య, సీనియర్ జర్నలిస్ట్ రామిశెట్టి విజేత, మందటి రమణ, చక్రవర్తి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యలమందల జగదీష్, కార్యదర్శి కర్రిషా అశోక్, నాయకులు సంతోష్, పి.పానకాల రావు, మీడియా ఇంచార్జ్ తిరుపతిరావు, అప్పారావు, ఇసాంపల్లి వెంకటేశ్వర్లు, మోహన్, వెంకటకృష్ణ, గోవింద్, పులి శ్రీను, నల్లమోతు శ్రీనివాస్ , వెంకటరెడ్డి , ప్రభాకర్ రెడ్డి, రోజా, పెంటి వెంకటేశ్వర్లు, కుమార్, ఉపేందర్, ఎస్ డి యాదగిరి, శ్రీధర్, నున్న నాగేశ్వరరావు, రాయల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

